తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
18 అక్టోబర్ 2024
పేజీలు : 08



# ఇంద్రేశంలో ఇబ్బడిముబ్బడిగా

## తీసుకున్న అనుమతులకు..కడుతున్న అంతస్తులకు పొంతనే లేదు




### నేతల ప్రోద్బలంతో నిమ్మకునీరెత్తినట్టు అధికారులు

### తూతూ మంత్రంగానే కూల్చివేతల పర్వం..!!

### అక్రమ కట్టడాలపై ప్రభుత్వ యంత్రాంగం చర్యలుండేనా..?

పటాన్‌చెరు రూరల్ (జనంసాక్షి)

హవ్వా..! నవ్విపోదురుగాక.. అక్కడ తంతు చూసిన ఎవ్వరైనా సిగ్గుపడుదురుగాక. అనుమతులకు, అంతస్తులకు పొంతనే ఉండదుగాక ఉండదు. భారీ భవనాల మాటున 'అవినీతి' మోజు రాజ్యమేలుతున్న చందంగా మారింది. నేతల అండదండలుంటే చాలు.. ఎంచక్కా నిర్మాణాలు చేసుకోవచ్చు. ఫిర్యాదులు ఎన్ని వెళ్లినా పట్టింపులేదన్నట్టు అధికారులూ, పంచాయతీ పరిధిలోనే అక్రమ కార్యకలాపాలూ వెరసి ప్రభుత్వ యంత్రాంగం కండ్లుగప్పి ఇబ్బడిముబ్బడిగా నిర్మాణాలు సాగుతున్నాయి.

8లో..

## ప్రభుత్వాలు మారినా..

# పల్లె రోడ్లు మారలే



ఝరాసంగం,అక్టోబర్ 17(జనం సాక్షి):

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల సౌకర్యార్థం దూరభారం తగ్గించేందుకు శివారు సందు రోడ్లను గుర్తించి వాటిని మెరుగుపర్చాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులదే. కానీ ప్రజల సౌకర్యాలను పట్టించుకోక పోవడంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ఎన్నికల సమయంలో గ్రామాలకు ఆయా పార్టీల నాయకులు ఓట్ల కోసం దూరభారం తగ్గించి, శివారు రోడ్లను పూర్తి చేస్తామని గొప్పలు చెప్పడమే తప్ప నెరవేర్చడంలో విఫలమవుతున్నారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు మండల కేంద్రముకు, పట్టణాలకు అవసర నిమిత్తం వెళ్ళాలంటే చుట్టూ తిరిగి వెళ్ళాల్సిన దుస్థితి నెలకొంది. మండలంలోని గంగాపూర్ నుంచి కొల్లూర్ గ్రామం మీదుగా మండల కేంద్రమైన ఝరాసంగంకు రావాలంటే 10 కిలో మీటర్ల దూరం అవుతుంది.

8లో..



మహబూబ్ నగర్ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెడుతున్న పోలీస్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డీజీపీ జితేందర్ ను తెలంగాణ శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి, మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, సర్పంచ్‌ల సంఘం జేఏసి అధ్యక్షులు యాదగిరిలు గురువారం కలిసి వినతి పత్రం సమర్పించారు.
మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఏమ్మెల్యే



నర్వ (జనం సాక్షి):

నర్వ మండల కేంద్రంలో,సింగల్విండో బ్యాంకు నందు, పౌరసరఫరాల సంస్థ ద్వారా వరి కొనుగోలు కేంద్రాన్ని మక్తల్ ఏమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. సన్నరకం గ్రేడ్ ఏ వడ్లకు ధర, 2320/- రూపాయలు. గ్రేడ్ బి రకానికి 2300/- రూపాయలు, ప్రభుత్వం ఇస్తుందని,వరంగల్ రైతు డిక్లరేషన్‌లో భాగంగా క్వింటాలుకు 500/- రూపాయల బోనస్,

8లో..

# ప్రజలు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బీమా చేయించుకోవాలి

## ఏపీజీవీబీ మేనేజర్ చంపాలాల్

**చిలప్ చేడ్ అక్టోబర్ 17 (జనంసాక్షి):** మండలంలోని ప్రజలు ప్రతి ఒక్క వ్యక్తిగతంగా ఏపీజీవీబీ బ్యాంకులో ఎస్బిఐ జీవిత బీమా చేయించుకోవాలని బ్యాంకు మేనేజర్ చంపాలాల్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరంలో కుకుట్లపల్లి గ్రామనికి చెందిన చింతల లక్ష్మయ్య ప్రమాదవశతుగా మరణించడం జరిగింది. అతడికి మన ఏపీజీవీబీ బ్యాంక్ నందు ఖాతాఉండి అతని పేరు పైన వ్యక్తిగత ప్రమాద బీమా చేసుకోవడం జరిగింది. చింతల లక్ష్మయ్య మరణించడంతో అతడికీ నామినిగా అతడి భార్య చింతల భూమవ్వకు నేడు లక్ష్మయ్యకు సంబంధించిన టువంటి ప్రమాద బీమా చెక్కును ఎస్బిఐ జనరల్



ఇన్సూరెన్స్ వారు రూ. 20 లక్షల రూపాయల చెక్కును ఎస్బిఐ రీజనల్ బ్యాంక్ మేనేజర్ ఉదయ్ కిరణ్,నామిని భూమవ్వకు అందించారు. ఈ కార్యక్రమంలో అడ్వాన్స్ మేనేజర్ రజాక్ పాషా,చిట్కుల్ బ్యాక్ మేనేజర్ చంపాలాల్, అకౌంటెంట్ సంగమేశ్వర్,ఫీల్డ్ ఆఫీసర్ సిరిల్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి

**కౌడిపల్లి అక్టోబర్ 17 (జనం సాక్షి)** మెదక్ జిల్లా కౌడిపల్లిలో ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించిన కౌడిపల్లి గ్రామానికి చెందిన ఇట్టబోయిన శేఖర్, కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు. అనంతరం కౌడిపల్లి గ్రామానికి చెందిన బర్ల కృష్ణ ఆర్థిక ఇబ్బందులతో మరణించిన సంగతి తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి ఇంటికి పెద్ద దిక్కు అయిన కృష్ణ అకాల మరణం వారి కుటుంబానికి తీరనిలోటని అన్నారు. ఇంతకాలం కుటుంబ సభ్యుల మధ్యన కలిసిమెలిసి ఉండి ఒక వ్యక్తిని సడన్గా కోల్పోవడం అంటే కుటుంబ సభ్యులకే కాక బంధుమిత్రులు కూడా



కన్నీటి పర్యంతమవుతారని అన్నారు. ఈ రెండు కుటుంబాలకు ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందజేసేందుకు కృషి చేస్తామని వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శివాంజనేయులు, చిలుముల చిన్నంరెడ్డి, భుజరంపేట మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.



# విగ్రహ ప్రతిష్టాపనకు మంత్రిని ఆహ్వానం

**రాయికోడు, అక్టోబర్ 17, (జనం సాక్షి)** మండల కేంద్రమైన రాయికోడ్‌లో ఈ నెల 21న ప్రారంభించనున్న శ్రీ హనుమాన్ మందిర్ పునర్ నిర్మాణ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, దామోదర్ రాజనర్సింహకు గురువారం ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. సంగారెడ్డి లోని మంత్రి నివాసంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య ఆధ్వర్యంలో వారు మంత్రికి ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అందుకు సానుకూలంగా స్పందించి కార్యక్రమానికి తప్పక వస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, వైస్ చైర్మన్ వినయ్, నాయకులు సతీష్ కులకర్ణి, ఎం శివకుమార్ డీలర్ బక్కప్ప, తదితరులున్నారు.

# మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

## ప్రభుత్వపరంగా ఆర్థిక సహాయం ఇప్పించే కృషి చేస్తాం

**తూప్రాన్ సెప్టెంబర్ 17(జనం సాక్షి):** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం ఉసిరికపల్లి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజి రెడ్డి, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, శివంపేట్ మండల్ పిఏసిఎస్ చెర్మన్ చింతల వెంకట్రామరెడ్డి తెలిపారు. తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో మృతుల బంధువులను పరామర్శించిన అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు ప్రమాదంలో ప్రాణాలతో బయటపడ్డ డ్రైవర్ రాజాసింగ్‌పై వారి కుటుంబీకులు ఆగ్రహం వ్యక్తం



చేయగా దీనిపై సమగ్ర విచారణ తూప్రాన్ డీఎస్పి వెంకట్ రెడ్డి చేస్తారని మీకు ఎలాంటి అనుమానాలు ఉన్నా వారిని సంప్రదించవచ్చని మీకు అండగా మేము ఉంటామని వారు బాధ్యత కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఘోర రోడ్డు ప్రమాదంలో పొంబండ (భీమ్లా తాండ, సీతారాం తాండ, గ్రామపంచాయతీ) తండాలకు చెందిన ఏడుగురు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ప్రమాదంలో మరణించిన బాధిత కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. తూప్రాన్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఏడుగురి మృతదేహాలు వుండగా ఆసుపత్రిని సందర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పారు. శివంపేట పిఏసిఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ భీమ్లా తాండ, కుటుంబానికి 5 వేల రూపాయలు సీతారాం తాండ, కుటుంబానికి అక్షరాల 5 వేల రూపాయలు తన వంతు ఆర్థిక సహాయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు కరుణాకర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంతం రావు, కాంగ్రెస్ పార్టీ మండల్ నాయకులు నవీన్ గుప్తా, ప్రముఖ సంఘ సేవా అవార్డు గ్రహీత గంగాధర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టరేట్‌లో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** రామాయణ గ్రంథకర్త, ఆదికవి, మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను గురువారం కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని ప్రజావాణి గదిలో అధికారికంగా నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకలకు కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని కులమతాలకు చెందిన సంప్రదాయాలు, పండుగలకు ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ, మహనీయుల జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఖలీల్, డిపిఆర్ఓ ఎంఏ రషీద్, వసతి గృహాల వార్డెన్లు రేణుక, మసూద్, మంజుల, కలెక్టరేట్ అధికారులు ఉద్యోగులు, పట్టణ వాల్మీకి సంఘం నాయకులు బోయ లక్ష్మణ్, కండక్టర్ వెంకట రాములు, బోయ రమేష్, సైకిల్ రాములు, బోయ శరణప్ప, బోయ శేఖర్, డ్రైవర్ ఆంజనేయులు, రవికుమార్, దడవాయి ఆనంద్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల శవాలను బంధువులకు అప్పగింత

- తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద బంధువుల ఆందోళన
- డిఎస్పి హామీతో ఆందోళన విరమించిన బంధువులు

**తూప్రాన్ అక్టోబర్ 17(జనం సాక్షి):** శివంపేట వద్ద జరిగిన ప్రమాదంలో మృతి చెందిన ఏడుగురు సభ్యుల బంధువుల గ్రామస్తులు తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు చేరుకొని సుఖతప్రా హృదయాలతో ఏడుస్తూ కనిపించారు. వారిని ఓదార్చడానికి నాయకులు వచ్చి వారిని సమదానించారు. ఆర్తనాదలతో తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ఎక్కడ చూసిన తీవ్ర విషాద ఛాయలతో శోకాలతో దిగ్రాంర్ర పరిస్థితి చోటు చేసుకుంది. బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం లో



ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురు మృతి చెందిన విషయం రాష్ట్ర వ్యాప్తంగా అందరినీ కలిచి వేసింది. గురువారం శవాలకు పోస్టుమార్టం చేసి శవాలను బంధువులకు అప్పగించారు. ఈ క్రమంలో ఆసుపత్రి వద్ద మృతుల బంధువులు ఆందోళనలు చేశారు. చనిపోయిన వారిలో డ్రైవర్ మినహా మిగతా వారందరూ చనిపోయారని డ్రైవర్ కావాల్ని చేశాడంటూ అతనిని తమకు అప్పగించాలని పట్టుపట్టారు. అతను ఆసుపత్రిలో



చికిత్స పొందుతున్నాడని దీనిపై సమగ్ర విచారణ చేస్తామని మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆవుల రాజిరెడ్డి వెంకటరామిరెడ్డి చంద్ర గౌడ్లు మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్ అలీ బాధితులను సముదాయించే ప్రయత్నాలు చేశారు. చివరికి తూకా డిఎస్పితో సమగ్ర విచారణ చేపిస్తామని అందుకు మేము అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు. డిఎస్పి హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించి శవాలను తమ తండాకు తీసుకెళ్లారు.

# ఏఎంసి చైర్మన్‌ను సన్మానించిన బికేఎస్ నాయకులు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** భారతీయ కిసాన్ సంఘ్ కార్యాలయంలో గురువారం మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్న అనంతరం శివారెడ్డి రాంపురంను బిజెఎస్ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జోనల్ ఉపాధ్యక్షుడు వెంకోబా, జిల్లా కార్యదర్శి అనంతరెడ్డి ,జిల్లా ఉపాధ్యక్షుడు శాసమూల బాలప్ప, జిల్లా ఉపాధ్యక్షుడు పటేల్ రంగారెడ్డి, జిల్లా సహకార దర్శి ప్రభు మిస్కిన్, నగర ఉపాధ్యక్షుడు తంగు విశ్వనాథ్ రెడ్డి ,ఉపాధ్యక్షుడు గౌడుగు



లక్ష్మీనారాయణ, టింగునోళ్ల బుగ్గప్ప, ఉపాధ్యక్షుడు రాము, బాపనపల్లి ,సింగారం నరసింహులు,మాజీ కార్యదర్శి జంగిడి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గన్నప్ప, ఉట్కూర్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ కాంత్, ఉపాధ్యక్షులు పీకే అంజయ్య, వెంకటయ్య ,పగిదిమారి అధ్యక్షుడు నాగరాజు, మాజీ అధ్యక్షులు నర్సింహారెడ్డి, ఆదం పాషా అమీన్పూర్ లింగప్ప పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా రెవెన్యూ డివిజన్ సాధనకు ఉద్యమం

- సీపీఐ (ఎం) పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు
- శాఖ కార్యదర్శిగా ఆముదాల రంజిత్ రెడ్డి



**చేర్యాల అక్టోబర్ 17 (జనంసాక్షి):**
చేర్యాల రెవెన్యూ డివిజన్ ఉద్యమాన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని సీపీఐ(ఎం) చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు పేర్కొన్నారు. గురువారం సిపిఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చేర్యాల పట్టణంలో 1వ, 2, పెద్దమ్మ గడ్డ వార్డుల శాఖ మహాసభ చేర్యాల పార్టీ కార్యాలయంలో మెర్గోజు సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. చేర్యాల రెవెన్యూ డివిజన్ పై పోరాటాన్ని ఉధృతం చేయాలని ఈ మహాసభలో తీర్మానించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు హాజరై మాట్లాడుతూ.. చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూల్మిట్ట మండలాలలో 53 గ్రామ పంచాయతీలను కలిపి రెవెన్యూ డివిజన్ కోసం గత ఎనిమిది సంవత్సరాలుగా అనేక రూపాలుగా పోరాటాలు చేయడం జరిగిందని తెలిపారు. గత పది సంవత్సరాలుగా రాష్ట్రాన్ని పరిపాలించిన బీఆర్ఎస్ గాని 10 నెలల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కానీ రెవెన్యూ డివిజన్ పట్ల మాట్లాడకపోవడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. చేర్యాల ప్రాంతాన్ని కుక్కలు చింపిన విస్తారిలాగా చేశారని కొన్ని ప్రభుత్వ శాఖలను సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్ లకు అప్పజెప్పి చేర్యాల ప్రాంతాన్ని విచ్ఛిన్నం చేసి ఇక్కడి ప్రాంత ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని దీనిని సరి చేసుకోవాలంటే చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాల్సిందేనన్నారు. సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఆముదాల రంజిత్ రెడ్డిని శాఖ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ శాఖ మహాసభలో ఇప్పకాయల రాములు, ఆముదాల నర్సిరెడ్డి, ఇప్పకాయల శోభ, ముస్త్యాల ప్రభాకర్, ఖాతా పర్శరాములు, కే.కనకమ్మ, డి.కనకమ్మ, బోదాసు మల్లయ్య, కొంగరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ రామాలయం హనుమాన్ ఘాట్‌లో సప్తాహ

**రాయికోడ్, అక్టోబర్ 17 (జనం సాక్షి)**
మండల పరిధిలోని సంగపూర్ గ్రామ శివారులో గల శ్రీ రామాలయం, హనుమాన్ ఘాట్ మందిరంలో 3వ సప్తాహ మహెూత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నమని ఆలయం పూజారి రామ భక్త మహారాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి సప్తాహ కార్యక్రమం ఈనెల16న ప్రారంభమై 23వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రతిరోజు భక్తులకు అన్నదాన ప్రసాదం వితరణ కూడా జరుగుతుందన్నారు. అలాగే రామాలయం మందిరం ఆవరణలో 7రోజుల పాటు నిర్వహించే సప్తాహ కార్యక్రమంలో వివిధ గ్రామాల భజన భక్త బృందం సభ్యులు పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా బుధవారం రాత్రి అంతా శ్రీ శబరి మాత బజన మండలి సభ్యులు కర్చల్ భక్తులచే భజన కీర్తనలు నిర్వహించారు. మండలం పరిధిలో భజన భక్తులతో పాటు పరిసర ప్రాంతాల నుండి భజన కళాకారులూ విచ్చేసి సప్తాహ కార్యక్రమన్ని విజయవంతం చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.



## బీఆర్ఎస్వీ సమావేశానికి హాజరైన చేర్యాల నాయకులు

**చేర్యాల అక్టోబర్ 17 (జనంసాక్షి) :**
భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పిలుపు మేరకు జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సూచన మేరకు గురువారం తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్వీ ప్రతినిధుల సమావేశ కార్యక్రమానికి చేర్యాల, కొమురవెల్లి మండలాల నుంచి బిఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకాల పర్వతాలు యాదవ్, బిఆర్ఎస్వీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్, తాండ్ర సాగర్ తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ హాజరై అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో కళాశాల విద్యార్థి కమిటీలు ఏర్పాటు చేయాలని దిశానిర్దేశం చేశారని తెలిపారు. త్వరలోనే నియోజకవర్గ స్థాయిలో విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో సమావేశం కార్యక్రమాలు నిర్వహించే విధంగా ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలకు, నియోజకవర్గ బాధ్యులకు సూచించారు. నేటి ప్రభుత్వం మోస పూరిత హామీలతో అధికారంలోకి వచ్చి విద్యారంగాన్ని నిర్వీర్యం చేశారని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఉన్నపుడు విద్యారంగం అన్ని విధాలా అభివృద్ధి చెందిందని తెలిపారు.

# ఆదర్శప్రాయుడు వాల్మీకి మహర్షి

## ఎస్పిడి ఉదయ్ కుమార్ రెడ్డి



**మెదక్ బ్యూరో, అక్టోబర్ 17 (జనం సాక్షి):**
మెదక్‌లోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకుని గురువారం మహర్షి వాల్మీకి చిత్ర పటానికి ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పిడి ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..శ్రీ రాముడి దివ్య చరిత్రను మానవాళికి అందించిన వాల్మీకి మహర్షి మానవీయ విలువలను ప్రతిపాదిస్తూ ఆ జ్ఞానాన్ని ప్రపంచానికి అందించిన జ్ఞాన ఘని అని వేదాల సారాంశాన్ని, రాముని ఆదర్శాన్ని ప్రపంచానికి రామాయణం రూపంలో అందించిన "ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి" సందర్భంగా జిల్లా ప్రజలందరికీ మహర్షి వాల్మీకి జయంతిని శుభాకాంక్షలు తెలియజేశారు. మహర్షి వాల్మీకి నివాళులు అర్పించిన వారిలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎస్. మహేందర్ మినిస్టీరియల్ సిబ్బంది సూపరింటెండెట్ మణి, వలియా నాయక్, అనురాధ, సలీం, సాగర్, సిసి శ్రీనివాస్ రెడ్డి, ఎస్బీసిఐ సందీప్ రెడ్డి, ఆర్ఐ .శైలేందర్, ఎఆర్ ఎస్ఐ నరేష్, భవానీ కుమార్, మహిపాల్‌తో పాటు జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**రాయికోడు, అక్టోబర్ 17 (జనం సాక్షి)**
మండల కేంద్రమైన రాయకోడు తోపాటు మండలంలోని మహమ్మదాపూర్ ఇటుక పల్లి, పీపాడుపల్లి, తదితర గ్రామాలలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గురువారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం ఆయా గ్రామాలలో వాల్మీకి విగ్రహాల వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. మహమ్మదాపూర్ గ్రామంలో రాయికోడు ఎస్సై నారాయణకు ముది రాజ్ సంగం ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ మాజీ అధ్యక్షులు సి విట్టల్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాజు, ఉపాధ్యక్షులు జి.గోపాల్, సంఘం నాయకులు గువ్వ నారాయణ, రాజారామ్, బి బీమన్న, బి సిద్దయ్య, మామిడిపల్లి దుర్గయ్య, బి అంజయ్య, ఇందూరి కిష్టన్న, ఇందూరి సంగన్న, బాబూసాబ్ గా సంగయ్య, మామిడిపల్లి లక్ష్మణ్,ఇ లక్ష్మయ్య, బి సంగమేశ్వర్,ఇ అంజయ్య బర్దిపూర్ రాములు, బి బి రాజు,బి శంకర్, బి వెంకటేశం, గోవింద్ అశోక్,బి అశోక్ కుమార్, బి రాజేందర్, వడ్ల దశరథ్, తదితరులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మంత్రి సింగి రెడ్డి నిరంజన్ రెడ్డి



**ఖిల్లా ఘనపురం అక్టోబర్ 17 (జనం సాక్షి)**
ఖిల్లా ఘనపురం మండల పాలు గ్రామాల కార్యక్రమలలో మాజీ మంత్రి సింగి రెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు,మల్కాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్త వివాహంలో పాల్గొని దంపతులను అశ్విరాధించారు. అక్కడి నుండి షాపూర్ గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా స్థానిక బోయ వాల్మీకి కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. మామిడిమడలో నూతన ముదిరాజు కమ్యూనిటీ భవన ప్రారంభోత్సవం లో ముఖ్య అతిథిగా పాల్గొని కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ..ముదిరాజ్ కులము గొప్ప తనం పడాగోళ్ల సాయన్న చరిత్ర తెలుసుకుంటే చాలు అని కులాలను అడ్డు పెట్టుకొని రాజకీయం లబ్ది పొందేవారు ఎప్పటికి వారికి భవిషత్తు ఉండదు తోటి అన్ని కుల సంఘాల వారి మన్ననలు పొంది మంచి పది మందికి పంచడానికి ఉపయోగ పడాలి కాని స్వార్థ పూరిత రాజకీయాల అవసరాల



కొరకు కులాలను వాడుకోకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంగం జిల్లా డైరెక్టర్ అనమోని కృష్ణయ్య, మాజీ ఎంపిపి కృష్ణ నాయక్, రాజేందర్ రెడ్డి, రంగారెడ్డి,ముదిరాజ్ సంగం జిల్లా అధ్యక్షులు సాయిలు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాళ్ళ కృష్ణయ్య ,స్థానిక ముదిరాజ్ సంఘం నాయకులు నాగాన్న ముదిరాజ్, సొప్పరి గోపాల్, నాగరాజు ముదిరాజ్, ఉప్పరి కుర్మయ్య, కంపిల్లా రాములు, ముదిరాజ్ అనమోని నాగన్న, తిరుపతయ్య ఆంజనేయులు, ముదిరాజ్, గొడుగు సత్యంతదితరులు పాల్గొన్నారు.



## వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర అందరికి ఆదర్శం

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా గురువారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాల్మీకి చిత్రపటానికి ఎస్పీ పూలమాలవేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, ఆర్ ఎస్సై శివశంకర్, డిపిఓ సూపర్డెంట్ శంకర్ లాల్, ఆర్ముడు రిజర్వు పోలీసులు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ మందిర్ పునర్నిర్మాణానికి రూ. 51వేల విరాళం

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య

**రాయికోడు అక్టోబర్ 17 (జనం సాక్షి)**



మండల కేంద్రమైన రాయికోడు లోని శ్రీ హనుమాన్ మందిర్ పునర్మాణానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రముఖ న్యాయవాది జి అంజయ్య 51 వేల రూపాయల విరాలాన్ని గురువారం కమిటీ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ రాయికోడు గ్రామంలో అంగరంగ వైభవంగా హనుమాన్ మందిర్ పునర్నిర్మాణాన్ని చేపట్టడం చాలా అభినందనీయమని కొనియాడారు. భగవంతుని సేవలో తాము కూడా ముందుండి పాల్గొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది జి ఋషికేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, ప్రస్తుత వైస్ చైర్మన్ వినయ్ కుమార్, సతీష్ కులకర్ణి డీలర్ బకప్ప ఎం శివకుమార్ పి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ మీసేవ ఫెడరేషన్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా అనుగొండ విజయ్

**మఖ్తల్ అక్టోబర్ 17 (జనంసాక్షి)**
తెలంగాణ మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ నీ ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా మక్తల్ పట్టణ కేంద్ర మీసేవ నిర్వాహకుడు నారాయణపేట జిల్లా మీసేవ యూనియన్ ప్రధాన కార్యదర్శి అయిన అనుగొండ విజయ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ నన్ను నమ్మి తెలంగాణ మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు బైరా శంకర్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ మోయిాద్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ యావత్ మీసేవ నిర్వహాకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మీ సేవ హక్కుల కోసం పోరాడేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు.

## ప్రయాణికులను తరలించడంలో నాగర్ కర్నూల్ డిపో రాష్ట్రంలోనే 2వ స్థానం

### డిపో మేనేజర్ యాదయ్య

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, అక్టోబర్17 (జనంసాక్షి):**



అధికారుల ఆదేశాల మేరకు దసరా పండుగను పురస్కరించుకొని ఈనెల 1 నుండి 16 వరకు దసరా చాలెంజ్ చేపట్టడం జరిగిందని ఇందులో అత్యధిక మంది చేరవేతలో మరియు కిలోమీటర్‌కు అధిక ఆదాయాన్ని తీసుకురావడంలో నాగర్ కర్నూల్ డిపో రాష్ట్రంలో రెండవ స్థానంలో ఉందని డిపో మేనేజర్ యాదయ్య తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 16 రోజులపాటు డిపో లోని బస్సులు ఐదు లక్షల ఆరు కిలోమీటర్లు ప్రయాణం చేయడం జరిగిందని ఇందులో 9లక్షల లక్షల 8వేల మంది ప్రయాణికులను వారి గ్రామాలకు తరలించడం జరిగిందని అన్నారు. ఈ పీకే 69.91 ఓఆర్ 119.07 రావడం జరిగిందని ఈ రెండింటిలో డిపో రెండవ స్థానంలో నిలిచిందని తెలిపారు. ప్రతి బస్సు ప్రతిరోజు 411 కిలోమీటర్ల మేర ప్రయాణించడం జరిగిందని ఇందుకుగాను సుమారుగా 28732 ఆదాయం తీసుకురావడం జరిగిందని తెలిపారు.



## నూతన గృహప్రవేశం వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ భర్త జి శ్రీధర్ రెడ్డి

**మానవపాడు, అక్టోబర్ 17 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం పరిధిలో ఎర్రవల్లి మండలం జింకలపల్లి గ్రామనికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ముదిరాజ్ శివగోవింద్ గురువారం నూతన గృహప్రవేశం వేడుకల్లో పాల్గొన్న ఇటిక్యాల మండలం మాజీ ఎంపీపీ జి.శ్రీధర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వాల్మీకి మహర్షి జీవన విధానం భావి తరాలకు ఆదర్శనీయం

### వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 17 (జనంసాక్షి)**
రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి జీవన విధానం భావితరాలకు ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గురువారం వాల్మీకి జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐడిఓసీలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే మేఘా రెడ్డితో కలిసి మహర్షి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సత్ప్రవర్తన, సన్మార్గంలో నడవడిక మొదలు పెడితే మహర్షులవుతారని వాల్మీకీ జీవితం ద్వారా తెలుసుకోవచ్చునని అన్నారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ రామాయణ గ్రంథాన్ని రచించిన వాల్మీకి ఆదర్శనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అన్ని శాఖల జిల్లా అధికారులు, వాల్మీకీ కులస్తులు, ప్రజా సంఘాల నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఖిల్లాలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**ఖిల్లా ఘనపురం అక్టోబర్ 17 (జనం సాక్షి)**
ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో బోయ వాల్మీకి మండల కమిటీ సభ్యుల ఆద్వర్యంలో వాల్మీకి జయంతి సందర్భంగా వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బోయ వాల్మీకి కమిటీ మండల అధ్యక్షులు కావలి ఆంజనేయులు, యూత్ అధ్యక్షులు చుక్క జగన్, కురుమూర్తి నగేష్, రాజు వెంకటయ్య, కమ్మరి గోపాల్, పల్లటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**నర్వ (జనం సాక్షి)**
నర్వ మండల పరిధిలో కల్వాల్ గ్రామంలో,ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర రామాయణ కావ్యన్ని రచించిన వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలు వాల్మీకి బోయలు,గ్రామస్తులు వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోయ ఆంజనేయులు శ్రీను రవి తాయప్ప రామలు,గ్రామ మాజీ సర్పంచులు, వెంకట్రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ, విజయ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ అంపయ్య, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

### గ్రామంలో డ్రైనేజ్ నిర్మాణం పనులు చేయాలి
### సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి

**కొమురవెల్లి (జనం సాక్షి):**
కొమురవెల్లి మండలంలోని కిష్టంపేట శాఖా మహాసభ మాదాసు యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ మాసభలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ కిష్టంపేట రామ్ సాగర్ గ్రామాల మధ్యన గల వాగు పైన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని దీనితో ఈ రెండు గ్రామాల మధ్యన దూరం తగ్గుతుందని అంతేకాకుండా కిష్టంపేట గ్రామానికి చెందిన రైతుల పొలాలు వాగు అవతల ఉండడం వలన వాగు వచ్చినప్పుడు ఇటు చేర్యాల కొమురవెల్లి గ్రామాల నుండి పోవడం జరుగుతుంది. దీనివలన రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు కావున వాగు పై వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉన్నద నీ వెంటనే బస్టాండ్ నుండి డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని గ్రామంలో అన్ని వార్డులలో సిసి రోడ్లు పోయాలని అన్నారు. అర్హులైన వారందరికీ పెన్షన్స్ రేషన్ కార్డులు ఇండ్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం కిష్టంపేట గ్రామం సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శిగా ఎలికట్టే కనుకయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, తాడూరు రవీందర్ పేర్ల రాములు, రాజు, పోశయ్య, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాండురంగ స్వామి బ్రహ్మోత్సవ వేడుకలకు హాజరైన మక్తల్ ఎమ్మెల్యే

**ఆత్మకూర్ అక్టోబర్ 17 (జనం సాక్షి)**
వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండల పరిధిలోని మూలమల్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం మక్తల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు చిట్టెం రాంమోహన్ రెడ్డి శ్రీ పాండురంగ స్వామి వారిని దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ జోషి ఆధ్వర్యంలో చిట్టెం రాంమోహన్ రెడ్డి గారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలం మాజీ ఎంపీపీలు బంగారు శ్రీనివాసులు, వీరేశలింగం,



బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్ వార్డ్ కౌన్సిలర్ మండ్ల రామకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జి వేణుగోపాల్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు గడ్డం భీమన్న, కో ఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ బాషా, మాజీ ఉపసర్పంచ్ రంగారెడ్డి, గ్రామ నాయకులు పిన్నంచర్ల మాసన్న రాఘవేంద్ర పాల్గొన్నారు.

# అలాయి బలాయ్ ధూమ్ ధామ్ విజయవంతం చేద్దాం

**బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి**



**బెజ్జంకి,అక్టోబర్17,(జనం సాక్షి):** మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం మహిపాల్ మాట్లాడుతూ ఈనెల 20వ తారీకు ఆదివారం రోజున కొత్తపల్లి సాయిరాం గార్డెన్లో ఉదయం 10 గంటలకు అలాయ్ బలాయ్ ధూమ్ ధామ్ సాంస్కృతిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు, మానకొండూరు మాజీ శాసనసభ్యులు,మాజీ రాష్ట్ర సాంస్కృతిక సారధి చైర్మన్ రసమయి బాలకిషన్ పాల్గొంటున్నారని బీఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్,కనగండ్ల తిరుపతి,చింతకింది శ్రీనివాస్ గుప్తా,మాజీ ఏఎంసి చైర్మన్ కచ్చు రాజయ్య,ప్యాక్స్ వైస్ చైర్మన్ బండి రమేష్, మాజీ సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు చింతపల్లి సంజీవ రెడ్డి, బోయినపల్లి శ్రీనివాస్ రావు,గుబిరే మల్లేశం, పెద్దోల్ల శ్రీనివాస్ యాదవ్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్లు హన్మండ్ల లక్ష్మారెడ్డి,ముక్కిస తిరుపతి రెడ్డి, ముక్కిస రాజిరెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ దీటి బాలనర్సు, సోషల్ మీడియా ఇంచార్జి ఎల శేఖర్ బాబు, పట్టణ అధ్యక్షుడు వంగల నరేష్, నలువాల స్వామి, మాజీ ఏఎంసి డైరెక్టర్ దీటి రాజు, మాజీ దేవస్థానం చైర్మన్ బండారి రాములు, మాజీ డైరెక్టర్లు తిప్పారపు మహేష్, దొంతరవేణి ఓదెలు, యువజన విభాగం అధ్యక్షుడు బిగుల్ల మోహన్,యువజన విభాగం నియోజకవర్గ ఉపాధ్యక్షులు కొరివి తిరుపతి, విద్యార్థి విభాగంనాయకులు బిగుల్ల దుర్గ సుదర్శన్, పోట్లపెల్లి శివకృష్ణ, బిసి సెల్ అధ్యక్షుడు కల్లూరి రమేష్, ఎస్సి సెల్ అధ్యక్షుడు బెజ్జంకి కిష్టయ్య, బామాండ్ల లక్ష్మణ్, ఒగ్గు దేవరాజు, మామిడ్ల తిరుపతి, మాంకాల బాబు ,లింగాల బాబు, మాంకాల నగేష్, ముక్కిస శ్రీనివాస్ రెడ్డి, మాంకాల శ్రీనివాస్, కనగండ్ల శంకర్ పాల్గొన్నారు.

# అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలి



**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ బ్యూరో, అక్టోబర్ 17 (జనం సాక్షి):** పట్టభద్రులు, శాసనమండలి ఎన్నికకు ఓటరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా హవేలీ ఘన్పూర్ మండలం తాసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటరు నమోదుపై ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం,ఉమ్మడి మెదక్- నిజామాబాద్- అదిలాబాద్- కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం సంబంధించి అర్హత కలిగిన జిల్లాలోని తాసిల్దార్ కార్యాలయంలో ఓటరు నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు నవంబర్ 23 న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ప్రచురించాలని, డిసెంబర్ 9 లోపు డ్రాఫ్ట్ జాబితా పై అభ్యంతరాలను స్వీకరించి డిసెంబర్ 25 లోపు పరిష్కరించాలని, డిసెంబర్ 30న తుది ఓటర్ జాబితా ప్రచురించాల్సి ఉంటుందని అన్నారు. తాసిల్దార్ కార్యాలయాల్లో ఓటరు నమోదు ఫారాలు ఉచితంగా అందచేయనున్నట్లు తెలిపారు. పూరించిన దరఖాస్తులు తహసీల్దార్ కార్యాలయాల్లో అందచేయాలని సూచించారు. నవంబర్ 6వ తేది వరకు ఓటరు నమోదుకు అవకాశం ఉన్నదని అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని ఆయన పేర్కొన్నారు.



# దేవుళ్లకే రక్షణ లేదు

## హిందూ దేవాలయాలపై దాడులు

**సంగారెడ్డిప్రతినిధి, అక్టోబర్ 17(జనంసాక్షి)** గుర్తు తెలియని దుండగులు పలుచోట్ల హిందూ దేవాలయాలను ధ్వంసం చేస్తున్నారు ఈ ఘటన హిందూ బంధువులు అందరూ కూడా జీవించుకోలేక పోతున్నారని జంగమ అర్చక పురోహితులు మహేష్ స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఒక వారం రోజుల్లో మూడు ఘటనలు జరగడం అమానుషం. హైదరాబాదు ముత్యాలమ్మ దేవాలయం అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేయడం అది మరవకముందే సదాశివపేట పట్టణం శ్రీ మాణిక్ ప్రభు మందిర్ ముందుగల ఆంజనేయ స్వామి దేవాలయంలో గణపతి విగ్రహము, ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ధ్వంసం చేయడం అది జరిగిన మరుసటిరోజే సదాశివపేట మండలం కంబాలపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి సంబంధించిన ముఖద్వారం వద్ద ఏనుగు విగ్రహాన్ని ధ్వంసం చేయడం చాలా దారుణమని వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి హిందూ దేవాలయాల పైన జరుగుతున్నటువంటి ఈ దుశ్చర్యలను అడుకోవాలని ఈ ఘటనలకు పాల్పడుతున్నటువంటి దుండగులు ఎవ్వరైనాప్పటికీ వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వానికి విన్నపం తెలియజేశారు.

# ఘనంగా ప్రారంభమైన సిద్దిపేట టీఎన్జీవో కార్యవర్గ సమావేశం



**సిద్దిపేట బ్యూరో అక్టోబర్ 17 (జనం సాక్షి)** తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్ కార్యదర్శి కోమండ్ల విక్రం రెడ్డి మాట్లాడుతూ..నూతన ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లడానికి ఉద్యోగస్తులందరూ కృషి చేస్తున్నారని తెలంగాణ ఏర్పడిన తర్వాత ఉద్యోగులు ఎంతో కష్టపడి సిద్దిపేట జిల్లాను అన్ని రంగాలలో ముందుంచి తెలంగాణలో అత్యుత్తమైన జిల్లాగా నిలిపినటువంటి సిద్దిపేట ఉద్యోగులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు ఉద్యోగులకు ఏ సమస్యలు వచ్చినా ఆ సమస్యల పట్ల చొరవ తీసుకొని సమస్య పరిష్కారం అయ్యే విధంగా టీఎన్జీవో సంఘం ఎప్పుడు ముందుంటుందని గత 75 సంవత్సరాల నుంచి ఈ సంఘం పనిచేస్తుందన్నారు. ఈ సమావేశంలో కొన్ని తీర్మానాలను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ తీర్మానాలన్నిటిని జిల్లా కార్యవర్గ సభ్యులు తాలూకా అధ్యక్ష కార్యదర్శులు ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శులు అందరు కూడా ఏకగ్రీవంగా తీర్మానాలను ఆమోదించడం జరిగింది. ఇట్టి కార్యవర్గ సమావేశానికి సిద్దిపేట జిల్లా టీఎన్జీవో సహాధ్యక్షులు నిమ్మ సురేందర్ రెడ్డి, కోశాధికారి అశ్వక్ అహ్మద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు తాలూకా అధ్యక్ష కార్యదర్శులు ఫోరం అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకుంటాం

- **నివాళి అర్పించిన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి**
- **కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నియోజకవర్గ ఇన్చార్జ్ రాజిరెడ్డి**



**శివ్వంపేట అక్టోబర్ 17 (జనంసాక్షి):** శివ్వంపేట మండలం ఉసిరికపల్లి గ్రామ శివారులో బుధవారం సాయంత్రం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డిలు దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, గురువారం శివ్వంపేట మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో తాళ్లపల్లి తండాకు చెందిన శివరాం అతడి భార్య దుర్గమ్మ, అలాగే జెగ్యా తండాకు చెందిన అనిత తో పాటు ఆమె కుమార్తె లు ఇందు, శ్రావణి అలాగే భీమ్లా తండాకు చెందిన శాంతి ఆమె కుమార్తె అమ్ము మృతదేహాల వద్దకు వెళ్లి ఘన నివాళులు అర్పించి, వారి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, ఆవుల రాజిరెడ్డి, ఆంజనేయులు గౌడ్, సుహాసిని రెడ్డిలు మాట్లాడుతూ ఈ రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అదేవిధంగా జిల్లా మంత్రుల దృష్టికి తీసుకెళ్లామని ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందేలా తామంతా కృషి చేస్తామన్నారు. మృతుల కుటుంబాలకు తమందారం అండగా ఉంటామని అన్నారు. నివాళి అర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి, నర్సాపూర్ మాజీ ఎంపిపి జ్యోతి సురేష్ నాయక్, నర్సాపూర్ బ్లాక్ అధ్యక్షులు రిజ్వాన్, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేష్, శివ్వంపేట మండల పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, సొసైటీ చైర్మన్ చింతల వెంకట్ రాంరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి, మాజీ జెడ్పిటిసి కమల పూల్ సింగ్ దంపతులు, సంఘ సేవకులు బండారి గంగాధర్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, రైతు సమన్వయ సమితి మాజీ జిల్లా సభ్యుడు బానోత్ రవి నాయక్, జంగం వెంకటేష్, బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, మల్లేష్ యాదవ్, నరసింహ చారి లతో పాటు కాంగ్రెస్ పార్టీ ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## పెద్దచెల్మెడలో సాయాబీన్ కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మునిపల్లి,అక్టోబరు 17(జనం సాక్షి):**
మునిపల్లి మండలం పెద్దచేల్మెడ పిఎసిఎస్ లో సొయాబిన్ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం అయింది. గురువారం నాడు రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పద్మ దుర్గయ్యలు ప్రారంభించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు ప్రభుత్వం క్వింటాలుకు రూ.లు 4892లను నిర్ణయించిం దన్నారు. రైతులు కొనుగోలు కేంద్రానికి అమ్మకానికి తెచ్చే ముందు తమ సరుకులు నాణ్యతకు లోబడి ఉన్నాయా లేదా చూసుకోవాలన్నారు. తాలుగింజలు, కల్తీగింజలు, పొట్టు ఇతర వ్యర్థ పదార్థాలు లేకుండా శుభ్రపరిస్తే నాణ్యత పెరిగి ఆశించిన మద్దతు ధర లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన వెంకట్ రాంరెడ్డి

**శివ్వంపేట అక్టోబర్ 17 (జనంసాక్షి)**
బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన శివ్వంపేట మండల పరిధిలోని భీమ్లాతాండ, అలాగే సీతారాంతాండ గ్రామ పంచాయతీ జెగ్యా తండాలకు చెందిన బాధిత కుటుంబ సభ్యులకు గురువారం శివ్వంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చింతల వెంకట్ రాంరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వెళ్లి మృతుల కుటుంబాలకు పరామర్శించి, వారి ప్రగాఢ సానుభూతి తెలియజేసీ, మనోధైర్యం చెప్పారు. ఆ తర్వాత భీమ్లా తాండ కుటుంబానికీ 5 వేల రూపాయలు అలాగే జెగ్యా తండా కుటుంబానికి 5 వేల రూపాయలు అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం జరిగిన అంత్యక్రియల్లో వెంకట్ రాం రెడ్డి పాక్స్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఉమా లక్ష్మీకాంతం, కాంగ్రెస్ మండల నాయకులు నవీన్ గుప్తా, సంఘ సేవకులు బండారి గంగాధర్, మాజీ సర్పంచ్ బానోత్ సోని రవి నాయక్, ఇతర నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.

# అతివేగం, అజాగ్రత్త కారణంగానే రోడ్డు ప్రమాదాలు..!

### సీఐ జక్కుల హనుమంతు

**న్యాల్ కల్, అక్టోబర్ 17, (జనం సాక్షి) :**
అతివేగం, అజాగ్రత్త కారణంగానే తరచుగా రోడ్డు ప్రమాదాలు జరిగి మృతి చెందడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని జహీరాబాద్ గ్రామీణ వలయాధికారి జక్కుల హనుమంతు అన్నారు. గురువారం మండలంలోని గంగువార్, గణేష్ పూర్, మెటల్ కుంట, మిర్జాపూర్ (బి) గ్రామాలకు చెందిన పలువురు జహీరాబాద్ - బీదర్ రోడ్డు, గంగ్వార్ ప్రధాన కూడలి వద్ద కర్ణాటకలోని బీదర్ నుండి జహీరాబాద్ మీదుగా హైదరాబాద్ రాకపోకలు సాగిస్తున్న వాహనాలను ఆపి వాహన చోదకులు, డ్రైవర్లకు స్థానికులు వాహనాలను అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ



కుటుంబాలను వీధుల పాలు చేయకూడదని అందుకు బస్సు వాహన చోదకులు ప్రయాణికులను రక్షించాలని కోరుతూ.. వాహన జోధకులు, కండక్టర్లకు సన్మానించి పూలమాలను అందజేశారు. మర్యాద పూర్వకంగా సత్కరించారు. పాతిక రోజుల వ్యవధిలో అతివేగం, అజాగ్రత్త కారణంగానే మండలంలోని గణేష్ పూర్ గ్రామం, ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందారని మృతి చెందారని, బీదర్ లోని ఆమ్లాస్పూర్ కు చెందిన ఇద్దరూ మృతి చెందారు. దిడికి గ్రామానికి చెందిన మరో నలుగురు తీవ్రంగా గాయాలై ఆసుపత్రి పాలయ్యారు. కేవలం పాతిక రోజుల వ్యవధిలోనే 9 మంది మృతి చెందగా, పలువురు తీవ్రంగా గాయాల పాలయ్యారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తూ వాహన చోదకులకు విన్నవించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, మల్లప్ప పాటిల్, బలరాం రెడ్డి, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగలాముఖీకీ మూల మంత్ర హెూమం

### అన్నదానం చేసిన శివకుమార్ గౌడ్ రమాదేవి దంపతులు

**శివ్వంపేట అక్టోబర్ 17 (జనంసాక్షి):**
శివ్వంపేట గ్రామంలోని శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో పౌర్ణిమ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో బగలాముఖీ అమ్మ వారిని పసుపువర్ణ వస్త్రాలు, పుష్పాలతో శక్తి స్వరూపిని రూపాన్ని అద్భుతంగా అలంకరించారు. ఆ తర్వాత బగలా అష్టోత్తర శతనామార్చనలతో అమ్మ వారికి హరిద్రార్చన, ప్రత్యేక పూజలు, మహామంత్ర హెూమం చేపట్టారు. ఆ తర్వాత భక్తులందరికి స్వర్గీయ జిన్నారం పెద్దగోని లింగయ్య గౌడ్-అంజమ్మ దంపతుల జ్ఞాపకార్ధంగా వారి కుమారుడు కోడలు అయిన శివకుమార్ గౌడ్ -రమాదేవి దంపతులు తమ స్వంత డబ్బులతో శక్తి పీఠానికి తరలివచ్చిన భక్తులందరికీ అన్నదానం చేశారు. అంతకుముందు అన్నదాన మహత్యాన్ని బగలాముఖి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ భక్తులకు వివరించారు. అన్నదానం చేసిన అన్నన్ని భుజించడం వల్ల జ్ఞాన వైరాగ్యం సిద్ధిస్తుందని చెప్పారు.



ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధికార సభ్యులు జిన్నారం పెద్దగోని సూర్యకుమార్ గౌడ్, కొంతాన్ పల్లి సత్య నారాయణ గౌడ్, మాజీ వార్డు సభ్యులు పోచగౌడ్, కొండల్, ఇతర భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# 36 మంది ఉపాధ్యాయులు విధుల్లో చేరిక..!

**న్యాల్ కల్, అక్టోబర్ 17, (జనం సాక్షి):**
మండలంలోని జిల్లా పరిషత్, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలో నూతనంగా 36 గురు ఉపాధ్యాయులు విధుల్లో చేరారని మండల విద్యాధికారి మారుతి రాథోడ్ తెలిపారు. బుధవారం న్యాల్ కల్లోని మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎంఆర్సి) కార్యాలయంలో మండల విద్యాధికారి మారుతి రాథోడ్‌కు తాజాగా నూతనంగా ఎంపికైన ఉపాధ్యాయులు అనుమతి పత్రాలను అందజేశారు. మండలంలోని ఆయా



పాఠశాలలకు 40 గురు ఉపాధ్యాయులకు గాను బుధవారం 36 గురు ఉపాధ్యాయులు విధుల్లో చేరారు. స్కూల్ అసిస్టెంట్లు 5, ఎల్పి తెలుగు 1, ఎస్ జి టి ఉర్దు 9, ఎస్ జి టి 21 గురు ఉపాధ్యాయులు విధుల్లో చేరారు. త్వరలోనే మరో నలుగురు ఉపాధ్యాయులు విధుల్లో చేరనున్నారు. ఈ మేరకు నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు మండలంలోని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయం తనిఖీ

**అల్లాదుర్గం, అక్టోబర్ 17 (జనంసాక్షి )**
అల్లాదుర్గం తహశీల్దార్ కార్యాలయాన్ని గురువారం ఆర్డీవో రమాదేవి తనిఖీచేశారు. తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు ఆదేశాలిచ్చారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ దరఖాస్తులు మరియు



ఈ విషయంపై మీడియా కవరేజీతో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ధరణి పెండింగ్ ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలన్నారు. నిర్ణీత వ్యవధిలో భూసేకరణ మధ్యవర్తిత్వ కేసుల తనిఖీ జాబితాల తయారీ చేయాలన్నారు. సిబ్బంది ద్వారా కార్యాలయ సమయాలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఇప్పటి వరకు ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల వివరాలను ఆరా తీశారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా కమ్యూనికేట్ చేసి మరియు వారి సమస్యలను త్వరగా పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. మీసేవ డాష్ బోర్డులోని అన్ని రకాల సర్టిఫికెట్లు నిర్ణీత వ్యవధిలో క్లియర్ చేయాలన్నారు. కోర్టు కార్యాలయాన్ని ఆర్డీవో సందర్శించారు. ప్రారంభోత్సవానికి తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

## ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

**జిన్నారం అక్టోబర్ 17 (జనంసాక్షి)**
జిన్నారం మండలం లక్ష్మీపతి గూడెం నుండి ప్రిన్సిపల్ సెక్రెటరీ ఫర్ బ్యాక్వర్డ్ తెలంగాణ ప్రైవేట్ కి డిగ్రీ పీజీ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సభ్యులు అశోక్ గురువారం నాడు హైదరాబాద్ నగరంలో



కళాశాలల యాజమాన్యాలతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ డిగ్రీ పీజీ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ పరిధిలోని అన్ని డిగ్రీ మరియు పీజీ కళాశాల యజమాన్యాలు మరియు యూనివర్సిటీల అసోసియేషన్ నిర్ణయం మేరకు విన్నవించుకుంటున్నామని చెప్పేసి ప్రభుత్వము అందజేసే పీజీ రిభార్స్మెంట్ పైనే ఆధారపడి ప్రైవేట్ కళాశాలలో అర్హత అయిన విద్యార్థులకు ఉచిత విద్యా బోధన అందుకు గాను బోధనకు అయ్యే ఖర్చులన్నీ యజమాన్యాల భరిస్తున్నాయని మూడు సంవత్సరాల నుండి ప్రభుత్వము రియంబర్స్మెంట్ ఫీజులను విడుదల చేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందని ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని లేనియెడల నిరవధిక బంద్ పెద్ద ఎత్తున కొనసాగించక తప్పదని ప్రభుత్వాన్ని ఆయన గురువారం నాడు హెచ్చరించారు.



## వధూవరులను ఆశీర్వదించిన మంత్రి

**వీపనగండ్ల, అక్టోబర్ 17 (జనం సాక్షి).**
వీపనగండ్ల మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ సంగనముని టైలర్ రాముడు దంపతుల ఆహ్వానం మేరకు వారి కుమారుడైన ఉమేష్ కుమార్, భార్గవి ల వివాహానికి గురువారం తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, పురావస్తు మరియు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. జిల్లా డిసిసి చైర్మన్ మావిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, ఇంద్రకంటి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఇంద్రకంటి వెంకటేష్, మాజీ ఎంపిటిసి ధనుంజయుడు, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్, చిన్నారెడ్డి, రామ్ రెడ్డి, సంగినేనిపల్లి మాజీ సర్పంచ్ మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**మెదక్ బ్యూరో, అక్టోబర్ 17 (జనంసాక్షి):** కొల్చారం తాసిల్దార్ కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి తాసిల్దార్ మహమ్మద్ గఫర్ మియా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గిర్ధవర్ ప్రభాకర్, సిబ్బంది భూమయ్య, అమరేశ్వరి, నీరుడి శేకులు పాల్గొన్నారు.



**మెదక్ బ్యూరో అక్టోబర్ 17 (జనం సాక్షి):** మహనీయుల జీవితాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో వాల్మీకి జయంతి, కొమరం భీం వర్ధంతి సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్, గిరిజన సంక్షేమ అధికారి, సంబంధిత నాయకులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



**సంగారెడ్డిప్రతినిధి,అక్టోబర్ 17(జనంసాక్షి)** ఆది కవి మహర్షి వాల్మీకి జీవిత చరిత్ర తెలుసుకోవడం ద్వారా నేటి తరం వారి స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని గురువారం రోజున సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డిఆర్ఓ పద్మజ రాణి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్ , వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, కుల సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**న్యాల్ కల్, అక్టోబర్ 17, (జనం సాక్షి) :** శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకను మండలంలో భక్తులు ఘనంగా జరుపుకు న్నారు. గురువారం మహర్షి జయంతి సందర్భంగా మండలంలోని రాజోళ, ఖలీల్ పూర్, మిర్జాపూర్ (బి), న్యాల్ కల్, తదితర



గ్రామాల్లో వాల్మీకి యువజన, ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాజోళ గ్రామంలో మహర్షిని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పదుల సంఖ్యలో యువకులు గ్రామం నుండి క కల్ బేమల్, బసంతపూర్, మెటల్ కుంట, గంగువార్, మిర్జాపూర్ (బి) గ్రామాల వరకు భారీగా ద్విచక్ర ర్యాలీ నిర్వహించారు.



**మాగనూర్ (జనం సాక్షి):** వాల్మీకి జయంతి సందర్భంగా గురువారం మాగనూర్‌లో వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కే కృష్ణయ్య, వాకిటి శ్రీనివాసులు, అశోక్ గౌడ్ వేణుగోపాల్, వాల్మీకి సంఘం నాయకులు శంకర్ రవి శంకరు తదితరులు పాల్గొన్నారు.



**మక్తల్, అక్టోబర్ 17(జనంసాక్షి)** రామాయణ గ్రంథం వాల్మీకి మహర్షి జీవితం అందరికీ ఆదర్శప్రాయం అనుసరనీయమని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. వాల్మీకి జయంతి వేడుకలను బుధవారం మక్తల్ పట్టణంలో వాల్మీకి బోయ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హనుమంతు మాజీ జెడ్పిటిసి జి లక్ష్మారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ కాంగ్రెస్ నాయకులు జి .గోపాల్ రెడ్డి ,కట్ట సురేష్ కుమార్, కావాలి తాయప్ప, ఆనంద్ గౌడ్ ,బిజెపి నాయకులు దేవరింటి నర్సింహారెడ్డి, కర్ని స్వామి, జి.బలరాం రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రాజుల ఆశిరెడ్డి, చిన్న హన్మంతు, వాల్మీకి బోయ సంక్షేమ సంఘం నాయకులు బోయ రవికుమార్, బి .ఆంజనేయులు సూర్య ,బి.శ్రీనివాసులు, చిన్న వెంకటేష్, బోయ వెంకటేష్, చిన్న కొండయ్య,బోయ నర్సింహా, బి.కుర్మయ్య ,కత్తెపల్లి రాములు, బి.రామకృష్ణ, చిన్న నర్సిములు, పెద్దబోయ హన్మంతు, సాయిబాబా, రాజు తదితరులు పాల్గొన్నారు.

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని జోగులాంబ జోన్ 7 డిఐజి కార్యాలయంలో గురువారం ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా



నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి డిఐజి ఎల్ ఎస్ చౌహన్ పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఏ ఆర్ డిఎస్పి శ్రీనివాసులు, వర్టికల్ డిఎస్పి సుదర్శన్ సిబ్బంది పాల్గొన్నారు.



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)** మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి ఇందిర, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు పొన్నకల్ కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి ఎర్ర నరసింహ, కోశాదికారి కె.సంతోష్ కుమార్, సంఘం సభ్యులు యాదయ్య, రమేష్, చంద్రయ్య పాల్గొన్నారు.



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)** మహబూబ్ నగర్ జిల్లా బిజెపి కార్యాలయంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను బిజెపి శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా బిజెపి అధ్యక్షులు పి. శ్రీనివాస్ రెడ్డి హాజరై వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ అసెంబ్లీ కన్వీనర్ అచ్చిగట్ల అంజయ్య, మీడియా సెల్ కన్వీనర్ సతీష్ కుమార్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు మహేష్, జిల్లా కార్యాలయ ప్రాముఖ్యత సుబ్రహ్మణ్యం, వాల్మీకి సంఘం పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు పి సత్యం, పట్టణ అధ్యక్షులు నాగరాజు, వాల్మీకి నాయకులు అంజయ్య, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

**మహబూబ్ నగర్ రూరల్ అక్టోబరు17(జనంసాక్షి)** దేవరకద్ర నియోజకవర్గం మూసాపేట మండలం వేముల స్టేజి వద్ద, చక్రాపూర్, దాసరిపల్లి గ్రామంలో ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా దేవరకద్ర



మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం దాసరపల్లి గ్రామానికి చెందిన వాల్మీకి సోదరులు నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు.



**శ్రీరంగాపూర్ అక్టోబర్ 17 (జనం సాక్షి)** శ్రీరంగాపూర్ మండలం శ్రీరంగాపూర్ కంబాలాపూర్ తాటిపాముల,వెంకటాపూర్ గ్రామంలో వాల్మీకుల ఆధ్వర్యంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ సింగిల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు, గ్రామ అధ్యక్షుడు అంకె కురుమన్న మాజీ సర్పంచ్ సత్యం యాదవ్, కాంగ్రెస్ బీసీసీఎల్ అధ్యక్షులు రాజు గౌడ్ బజారన్న, శ్రీరంగాపూర్ మండల బిజెపి అధ్యక్షుడు ఎన్.విష్ణువర్ధన్, జే శ్యాము, జె.బాలయ్య,జె కొండయ్య, కృష్ణయ్య, కాంగ్రెస్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్నాయుడు, వెంకటయ్యనాయుడు, బాలస్వామి పాల్గొన్నారు.



**మల్దకల్ అక్టోబర్ 17 (జనం సాక్షి)** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల కేంద్రంలోని వాల్మీకి మహర్షి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గురువారం జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరితమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోకంలో రామాయణం ఆధారంగా ధర్మస్థావనగావించి,శ్రీరాముని లోకొత్తర పురుషునిగా చిత్రీకరించాడని, వాల్మీకి మహర్షి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్వాల రాజశేఖరరెడ్డి, రామకృష్ణ, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, సిక్కి మల్దకల్, గోవింద్, రాముడు ,చింతరేవుల సురేష్, ప్రహ్లాద్, చిన్న కిష్టన్న, జగదీష్, నర్సింహులు, కుర్వ శ్రీనివాసులు, ఎల్కూర్ నర్సింహులు, దేవరాజు, వెంకట్రాములు, రాము, అయ్యప్ప, ఏస్సేప్, లక్ష్మినారాయణ, జంగిలప్ప తదితరులు పాల్గొన్నారు.

**వీపనగండ్ల, అక్టోబర్ 18 (జనం సాక్షి)** వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల



గ్రామంలో ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వాల్మీకి సభ్యులతో కలిసి వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలవేసి నియోజకవర్గం మండల వాల్మీకి సోదరులకు నాగర్ కర్నూల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు ఎల్లెని సుధాకర్ రావు, బిజెపి యువ నాయకులు ధారా సింగ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి నాయకులు చిన్నంబావి మండల అధ్యక్షుడు జగ్గారెడ్డి శ్రీధర్ రెడ్డి, గోపి నాయుడు, శివ, వాల్మీకి మహర్షి కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

**నర్వ (జనం సాక్షి):**



నర్వ మండల కేంద్రంలో వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి. అనంతరం వాల్మీకి కమ్యూనిటి హాల్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఏమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటి హాల్‌ను పూర్తి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల, అన్ని గ్రామాల వాల్మీకి నాయకులు, బిజెపి కొండయ్య, మండల కాంగ్రెస్ పార్టీ ప్రసిడెంట్ చెన్నయ్య సాగర్, ఎన్అర్ఐ, కోర్ కమిటీ సభ్యులు, పోలీస్ చంద్రశేకర్ రెడ్డి, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## విధుల్లోకి నూతన ఉపాధ్యాయులు

**నాగల్గిద్ద అక్టోబర్ 17 (జనంసాక్షి)** నూతనంగా ఎంపికైనటువంటి ఉపాధ్యాయు లు విధుల్లోకి చేరారు. వారికి పీఆర్టీయూ సంఘం నాయకులు ఆహ్వానం పలికారు. 2024 డీఎస్సీ ద్వారా ఉద్యోగం సంపాదించి సంగారెడ్డి జిల్లాలోని నాగల్ గిద్ద మండలం లో నియామకమైన ఉపాధ్యాయ సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాం క్షలు తెలిపారు. మారుమూల మండలంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని పిఆర్టియు టీఎస్ నాగలిగిద్ద మండల అధ్యక్షులు శేరికార్ రమేష్, ప్రధాన కార్యదర్శి నాగనాథ్, ఉపాధ్యాయుల బృందం తెలియజేశారు.

## ప్రభుత్వాలు మారినా పల్లె రోడ్లు మారలే

శివారు సందు రోడ్డును ఏర్పాటు చేయకపోవడంతో, రాయికోడ్ మండలంలోని ధర్మాపూరం మీదుగా కప్పాడ్, తుమ్మన్ పల్లి గుండా ఝరాసంగం కు చెరుకోవాల్సి వస్తుంది.దీంతో దూరభారం 20 కిలోమీటర్ లు పెరుగుతుంది. అదే విధంగా గినియార్ పల్లి గ్రామ ప్రజలు ఝరాసంగం కు రావలంటే కోహీర్ మండలంలోని దిగ్వాల్ మీదుగా చుట్టూ తిరిగి రావాల్సి ఉంది. అదే ఈదులపల్లి,గినియార్ పల్లి గ్రామాల మధ్య కల్వర్ట్ ఏర్పాటు చేస్తే దూరభారం తగ్గి తొందరగా మండల కేంద్రమైన ఝరాసంగంకు చేరుకుంటారు. బిడెకన్నె గ్రామం నుంచి నేరుగా కుప్పానగర్ కంకర్ మిషన్ ప్రక్క గుండా రోడ్డు నిర్మిస్తే మండల కేంద్రమైన ఝరాసంగంకు దగ్గర అవుతుంది. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి ఆయా గ్రామాల మధ్య ఉన్న శివారు సందు రోడ్లను తారు రోడ్లు గా మార్చాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఏమ్మెల్యే

ప్రభుత్వం ప్రతి రైతుకు అందిస్తుందని ఏమ్మెల్యే తెలిపారు. అందరికి ఖాళీసంచులు అందేలా చూసుకోవాలని, తూకం విషయంలో తప్పులు లేకుండా సంబంధిత అధికారులు జాగ్రత్త వహించాలని, వీలైనంత తొందరగా రైతుల అకౌంట్లో డబ్బులు జామయ్యేలా చూడాలన్నారు. ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ఎవరైనా రైతులను మోసం చేస్తే తగిన చర్యలు తప్పవని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రసిడెంట్, చెన్నయ్య సాగర్, పిఏసిఎస్, చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,సిఇఓ ఉదయ్ కుమార్, పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల అన్ని గ్రామాల నాయకులు రైతులు పాల్గొన్నారు.



## గద్వాల ఆర్డీఓను సన్మానించిన రైతులు

**గద్వాల నడిగడ్డ, అక్టోబర్ 17 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని ఆయా మండలంలోని పలు గ్రామాల రైతులు ఆర్డీఓ ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. గత 8 సంవత్సరాల పాటు భూముల సమస్యతో బాధపడుతున్న రైతుల సమస్యలను పరిష్కరించడంలో ఆర్డీఓ కృషితో రైతులకు ఎంతో మేలు జరిగిందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు.



## పటేల్ ప్రభాకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన సరితమ్మ

**మల్దకల్ అక్టోబర్ 17(జనంసాక్షి)**

మల్దకల్ మండల పరిధిలో కుర్తిరావులచెరువు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు పటేల్ ప్రభాకర్ రెడ్డి తనయుడు పటేల్ రామచంద్రారెడ్డి బుధవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న గురువారం మాజీ జెడ్పీ చైర్ పర్సన్సరితమ్మ వారి స్వగృహంకి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈమె వెంట కాంగ్రెస్ నాయకులు లత్తిపురం వెంకటరామిరెడ్డి, అల్వాల రాజశేఖర్ రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రేశంలో ఇబ్బడిముబ్బడిగా..

## తీసుకున్న అనుమతులకు.. కడుతున్న అంతస్తులకు పొంతనే లేదు

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ఇంద్రేశం గ్రామ పరిధిలో అక్రమ నిర్మాణాలు ఎన్నో ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. రాజకీయ నాయకుల పేర్లు చెప్పి యథేచ్ఛగా నిర్మాణాలు చేస్తున్నారు. ఈ క్రమంలో అధికారులు కూడా అంతాగప్‌చుప్ వ్యవహారంగా ఉండిపోతున్నారు. పంచాయతీ కార్యదర్శిగానీ, ఉన్నతాధికారులుగానీ ఎవరూ స్పందించని పరిస్థితు లున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఫిర్యాదులు వెళ్లినా ఎవరూ ఏం చేయలేరని తెగేసి చెప్తున్నారంటే 'అక్రమార్కుల'కు అన్నివిధాలుగా కొందరి వెన్నుదన్ను లభిస్తున్నట్టు తెలుస్తోంది. ప్రధానంగా ఇంద్రేశం పరిధిలో అక్రమ నిర్మాణాలకు అడ్డూఅదుపూ లేదు. బిల్డర్లు అక్రమ నిర్మాణాలను అమ్ముకొని 250 గజాల నుండి 1000 గజాల స్థలాల్లో రెండు అంతస్తుల అనుమతులు తీసుకొని ఏకంగా ఐదారు అంతస్తులు నిర్మించడం స్థానిక ప్రజాప్రతినిధులకు, పలువురు అధికారులకు, బిల్డర్లకు కాసుల పంటగా మారిందనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి.

### నోటీసుల జాడే లేదు..

ఇంద్రేశం పంచాయతీ పరిధిలో భారీ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ ఇప్పటివరకు ఒక్క నోటీసు జారీ చేయలేదని తెలిసింది. ఓ నాయకుడు చెప్తేనే అధికారులు నోటీసులు ఇవ్వలేదని పలువురు చెబుతున్నారు. ఇక కూల్చివేతల మాట దేవుడెరుగు. చిన్నచిన్న గోడలు కూల్చి పైఅధికారులకు మాత్రం చర్యలు తీసుకున్నామనే సంకేతాలిస్తున్నారు. అమ్యామ్యాలు అందుకున్న తర్వాత ఇంకెక్కడి చర్యలు అంటూ స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులపై తీవ్ర ఒత్తిడి వస్తే తప్ప స్పందించడం లేదని, అప్పుడు కూడా రంగులు వేశామని చెప్పి చేతులు దులిపేసుకోవడం పరిపాటిగా మారిందని విమర్శలున్నాయి. అధికారులే దగ్గరుండి అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారని, ఉన్నతాధికారుల దృష్టికి వెళ్తే తప్ప గ్రామస్థాయి అధికారులు మాత్రం అస్సలు లెక్కచేయడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

## శ్రీ వాల్మీకి మహర్షి ఆలయం పునః విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే

**మల్దకల్ అక్టోబర్ 17 (జనంసాక్షి)**

మల్దకల్ మండల కేంద్రములో శ్రీ వాల్మీకి మహర్షి ఆలయం పునః విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో గురువారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరై వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఆదికవి వాల్మీకి మహర్షి రామాయణం రచించారు. ప్రతి ఒక్కరూ భక్తి భావంతో దేవుని అనుగ్రహం ఉన్న ఉన్నప్పుడే మనం ఏ పని చేసినా ఆ పనిలో విజయం కలుగుతుంది తెలిపారు. స్వతంత్ర పోరాటంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మరణించిన వారికి ఏ విధంగా ప్రభుత్వం తరపున జయంతి,వర్ధంతి కార్యక్రమాలు ప్రభుత్వం



కార్యాలయాలు నిర్వహిస్తారు. గద్వాల నియోజకవర్గంలో ప్రతి గ్రామాలలో పండగ వాతావరణం నెలకొంది.వాల్మీకి జయంతి వేడుకలు పండగ వాతావరణం వాల్మీకి మహర్షికి పూజించుకొని జరుగుతుంది. గ్రామాలలో రైతులు, ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని వాల్మీకి మహర్షి ఆశీస్సులతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టుతిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ, ఆలయ చైర్మన్ ప్రహల్లాదరావు, సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డంకృష్ణారెడ్డి, రమేష్ నాయుడు, మధుసూదన్ రెడ్డి,సీతారాం రెడ్డి, సత్యరెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, మాజీ ఎంపీపీలు రాజారెడ్డి, విజయ్, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న,పార్టీ నాయకులు అజయ్,రమేష్ రెడ్డి, నరసింహారెడ్డి, నరేందర్, మధు, పరశురాముడు, తిమ్మరాజు గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

## టియుసిఐలో ఐఎఫ్టియు విలీనం వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**మక్తల్ అక్టోబర్ 17 (జనంసాక్షి)**

ఈనెల 20వ తేదీన హైదరాబాద్‌లో జరిగే టియుసిఐలో ఐఎఫ్టియు విలీనం వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యస్ కిరణ్ మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గంపై, ప్రభుత్వాల యజమానుల అణచివేత, దోపిడి పెరుగుతున్నది. కార్మిక వ్యతిరేక విధానాలు తీవ్రంగా ముందుకు వస్తున్నాయి. ఆర్థిక దోపిడీయే కాకుండా, మత ఉన్మాద దృక్పథంతో ఫాసిస్టు విధానాలతో మోడీ ప్రభుత్వం ముందుకు వస్తున్నది. కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నది. కార్మికవర్గ ఐక్యతకూ, సమిష్టి ఉద్యమానికి దేశవ్యాపిత సంఘ నిర్మాణానికీ ఐ ఎఫ్ టి యు పరితపించింది. నిర్దేశించుకున్న లక్ష్యాలతో కొనసాగే దేశవ్యాపిత కార్మిక సంఘం కోసం అన్వేషించింది. తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, బెంగాల్, బీహార్, ఢిల్లీ, పంజాబ్, తదితర 14 రాష్ట్రాలలో సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న టీయుసీఐ దృష్టికి వచ్చింది. టీయుసీఐ నాయకత్వంతో గత సంవత్సరం కాలంగా అనేక దఫాలుగా చర్చించింది. ఉమ్మడి ప్రణాళికను ఆమోదించింది. దేశ వ్యాపిత నిర్మాణానికై ఐ ఎఫ్ టి యును, టీయుసీఐలో విలీనం చేయాలని ఐఎఫ్‌టియు తెలంగాణ రాష్ట్ర కమిటీ తీర్మానించింది. అక్టోబర్ 20, 2024న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే జనరల్ బాడీలో విలీన ప్రకటన చేయాలని నిర్ణయించాము. ఈ బహిరంగ ప్రకటన తర్వాత టీయుసీఐగా తెలంగాణలో కొనసాగుతుంది. దీనిని కార్మికులు, మిత్రులు అర్థం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము. ఐఎఫ్‌టియు పేరుతో 2,3 సంఘాలు కొనసాగుతున్నందున దాన్ని వదులుకొని టీయుసీఐగా కొనసాగాలని నిశ్చయించాము. విలీనానంతరం మోడీ తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లపై, సమాన పనికి సమాన వేతనం కోసం, కనీస వేతనాల జీవో సవరణ కోసం రాబోయే ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాపితంగా ఉద్యమించాల్సిన బాధ్యత కార్మిక



వర్గంపై ఉన్నది. ఈ విషయాలన్నింటినీ చర్చించుకొని, భవిష్యత్ దిశా నిర్దేశంకై, దేశవ్యాపపిత ఉద్యమ నిర్మాణంలో భాగస్వామ్యానికై అక్టోబర్ 20, 2024న నిర్వహించే విలీన సభకు హాజరై విజయవంతం చేయాలని, కార్మిక వర్గాన్ని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో వెంకటేష్, మల్లేష్, రాము, నరేష్, తాయప్ప, నారాయణ, చంద్రప్ప, నబి, వెంకటయ్య, లింగప్ప, పరుశురాం, నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకులను మోసం చేసిన బిఆర్ఎస్

**జిల్లా పర్యాటక అధికారి నరసింహ, వెంకట రాజయ్య**

**వీపనగండ్ల అక్టోబర్ 17 (జనం సాక్షి).**

వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో వాల్మీకి జయంతి జిల్లా పర్యాటక అధికారి కల్వరాల నరసింహ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకట రాజయ్య, సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వాల్మీకి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ... గతంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం బోయ కులస్తులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని అధికారంలోకి వచ్చారని తెలిపారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత బోయ కులస్తులను విస్మరించిందని అందుకే గత అసెంబ్లీ ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పడం జరిగిందని అన్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బోయ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా కృషి చేయాలని వారు ప్రభుత్వ విజ్ఞప్తి చేశారు. వాల్మీకి జీవితం అందరికీ ఆదర్శప్రాయంగా ఉండాలని తెలిపారు. జీవితంలో ఒడిదుడుకులను చవిచూసిన వాల్మీకి ఇతిహాస గ్రంథమైన రామాయణం వ్రాసి అందరికీ ఆదర్శప్రాయుడయ్యాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, సాయిరాం, తిరుపతయ్య, రామచంద్రయ్య మరియు వాల్మీకి కులస్తులు పాల్గొన్నారు.

